

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువతి యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | బుధవారం 6, మే 2026 | సంపుటి :16 సంచిక :41 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



## దేశవ్యాప్తంగా పెను
# సంక్షోభం పొంచి ఉంది..

### బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది: కేజ్రీవాల్

పశ్చిమ బెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన తర్వాత, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశవ్యాప్తంగా ఒక ప్రధాన రాజకీయ సంక్షోభం పొంచి ఉందని, బీజేపీ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోందని ఆయన ఆరోపించారు.

వార్త 2లో

## టీవీకే లెజిస్లేచర్ పార్టీ నేతగా
# విజయ్ ఎన్నిక

- విజయం సాధించిన పార్టీ అభ్యర్థులతో సమావేశం
- ముఖ్యమంత్రిగా విజయ్ పగ్గాలు చేపట్టేందుకు మార్గం
- మద్దతు కూడగట్టే వ్యవహారంలో దూకుడుగా వ్యవహరించరాదు
- ఏ రాజకీయ పార్టీని బతిమాలే విధంగా ఉండకూడదు
- మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖం



తమిళగ వెట్రి కళగం శాసనసభాపక్ష నేతగా ఆ పార్టీ అధినేత విజయ్ మంగళవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ అభ్యర్థులతో టీవీకే కార్యాలయంలో విజయ్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో లెజిస్లేటివ్ పార్టీ నేతగా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమైంది. టీవీకే తమిళనాడులో అనూహ్య విజయం సాధించినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లను దక్కించుకోలేక పోయింది.



వార్త 2లో



## తమిళనాడు సీఎం ఎం.కే. స్టాలిన్ రాజీనామా.. గవర్నర్ ఆమోదం

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ద్రవిడ మున్నేట్ర కజగం పరాజయం పాలైన నేపథ్యంలో.. ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తన పదవికి రాజీనామా చేశారు. 2

## రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత
# ఛీ కొట్టించుకునే పరిస్థితులు

- రాష్ట్రం బాగుపడాలంటే ఏకైక మార్గం బీజేపీ
- ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో
- ప్రజలు స్పష్టమైన తీర్పు
- కాంగ్రెస్ పార్టీని ఎన్ని శాపనార్థాలు పెట్టినా వేస్ట్
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



వార్త 2లో

## కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్
# చేసే దమ్ము రేవంత్‌కు లేదా

**కరీంనగర్,**

సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదా అని ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపై రేవంత్ మళ్లీ వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు. 'కేసీఆర్‌తో బేరం కుదరలేదా. ఢిల్లీకి మూటలు సరిగా ముట్టడం లేదా. అన్ని కేసులను సీబీఐకి ఎందుకు అప్పగిస్తారు' అంటూ మండిపడ్డారు. రైతులు ఏడుస్తున్నారని.. వారి విషయంలో ప్రభుత్వానికి మానవత్వం లేదని కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. ఎంతమంది చనిపోతే రేవంత్ రెడ్డి కళ్లు చల్లబడతాయంటూ వ్యాఖ్యానించారు.





### జూబ్లీహిల్స్ అమ్మాయిల ట్రాప్ కేసు.. మరో నలుగురి అరెస్ట్

వార్త 2లో



2

### బీసీ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది: వీహెచ్

## బిజెపికి సిఇసి ఏజెంట్‌గా
# మారింది

బిజెపికి ప్రతిపక్ష నేతల్ని టార్గెట్ చేయడం అలవాటేనని దీదీ మమతా బెనర్జీ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షా కనుసన్నల్లోనే ఓట్ల తొలగించే ప్రక్రియ జరిగింది అని అన్నారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల కమిషన్ పై మమతా తీవ్ర విమర్శలు చేశారు.




2



2

### కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో విఫలమైంది : హరీష్ రావు



2

### ఒకేరోజు 6 ప్రాంతాల్లో హైడ్రా దాడులు.. అక్రమ యూనిట్లపై ఉక్కుపాదం

# టీవీకే లెజిస్లేచర్ పార్టీ నేతగా విజయ్ ఎన్నిక





## విజయం సాధించిన పార్టీ అభ్యర్థులతో సమావేశం

## ముఖ్యమంత్రిగా విజయ్ పగ్గాలు చేపట్టేందుకు మార్గం

## మద్దతు కూడగట్టే వ్యవహారంలో దూకుడుగా వ్యవహరించరాదు

## ఏ రాజకీయ పార్టీని బతిమాలే విధంగా ఉండకూడదు

## మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖం

చెన్నై: న్యూస్‌వార్ ప్రతినిధి

తమిళగ వెట్రి కళగం శాసనసభాపక్ష నేతగా ఆ పార్టీ అధినేత విజయ్ మంగళవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ అభ్యర్థులతో టీవీకే కార్యాలయంలో విజయ్ సమావేశమ య్యారు. ఈ సమావేశంలో లెజిస్లేటివ్ పార్టీ నేతగా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమైంది. టీవీకే తమిళనాడులో అనూహ్య విజయం సాధించినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లను దక్కించుకోలేక పోయింది. దీంతో పార్టీకి అవసరమైన సీట్లను కూడగట్టే విషయంపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగిట్టు చెబుతున్నాయి. మద్దతు కూడగట్టే వ్యవహారంలో దూకుడుగా వ్యవహరించరాదని, ఏ రాజకీయ పార్టీని బతిమాలే విధంగా ఉండకూడదని టీవీకే నేతలు ఒక అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే 108 స్థానాల్లో విజయం సాధించింది. మెజారిటీకి మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం ఉంది. టీవీకే సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖంగా ఉందని తెలుస్తోంది. రెండు మంత్రి పదవులను కాంగ్రెస్ ఆశిస్తోందని, వామపక్ష పార్టీలు సైతం టీవీకే నేతలతో సంప్రదింపులు సాగిస్తున్నాయని చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్-5, వీసీకే-2, సీపీఐ-2, సీపీఎం-2 సీట్లు గెలుచుకున్నాయి. ఐయూఎంఎల్, డీఎండీకే, పీఎంకే పార్టీలను నుంచి కూడా టీవీకేకు మద్దతు లభించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

# దేశవ్యాప్తంగా పెను సంక్షోభం పొంచి ఉంది..

## బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది: కేజ్రీవాల్

న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమ బెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన తర్వాత, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశవ్యాప్తంగా ఒక ప్రధాన రాజకీయ సంక్షోభం పొంచి ఉందని, బీజేపీ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోందని ఆయన ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఓటమిని, అస్సాంలో బీజేపీ పట్టును ప్రస్తావిస్తూ.. అధికార బలం, దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని విపక్షాలను అణచివేస్తున్నారని కేజ్రీవాల్ విమర్శించారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ఓటమి పాలవ్వడం ప్రజాస్వామ్యానికి చేటని, ఇది కేవలం ఒక రాష్ట్ర ఎన్నికల ఫలితం మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుపై దీని ప్రభావం ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అన్ని ప్రతిపక్ష పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ విజయం సాధించిన విధానం సరైనది కాదని, త్వరలోనే దేశం తీవ్రమైన రాజకీయ, సామాజిక సంక్షోభాన్ని ఎదుర్కోబోతో ందని ఆయన హెచ్చరించారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఫలితాల తీరుపై కేజ్రీవాల్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఇలా ఉండగా, బీజేపీ తన గెలుపును ప్రజాస్వామ్య విజయంగా చెప్పుకుంటుండగా, కేజ్రీవాల్ మాత్రం ఇది 'ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే' అని అంటున్నారు.

# తమిళనాడు సీఎం ఎం.కే. స్టాలిన్ రాజీనామా.. గవర్నర్ ఆమోదం

చెన్నై (తమిళనాడు), న్యూస్‌వార్ ప్రతినిధి

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ద్రవిడ మున్నేట్ర కజగం (ఐవీఖ) పరాజయం పాలైన నేపథ్యంలో.. ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ రోజు (మంగళవారం) మధ్యాహ్నం ఆయన లోక్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. స్టాలిన్ రాజీనామాను గవర్నర్ వెంటనే ఆమోదించారు. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని గవర్నర్ ఆయన్ని కోరారు. తాజాగా జరిగిన 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కజగం' పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. 234 అసెంబ్లీ స్థానాలకు గాను.. ుఎఖ 108 స్థానాలను కైవసం చేసుకోగా.. అధికారంలో ఉన్న ఐవీఖ కేవలం 59 స్థానాలకే పరిమితమైంది. ఒక భారీ కుదుపుగా, ముఖ్యమంత్రి స్టాలిన్ తన సొంత నియోజకవర్గమైన కొలత్తూరులో ుఎఖ అభ్యర్థి వి.ఎస్. బాబు చేతిలో 8,795 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. రాజీనామా అనంతరం స్టాలిన్ 'శ' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. 'ప్రజల తీర్పును శిరసావహిస్తున్నాను. గత ఐదేళ్లలో డీఎంకే ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసింది. మా కూటమికి మద్దతు తెలిపిన కోట్లాది మంది ఓటర్లకు కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు డీఎంకే మిత్రపక్షాలైన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నేతలతో స్టాలిన్ బుధవారం సమావేశం కానున్నారు. తమిళనాడు రాజకీయాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న డీఎంకే-ఏఐఏడీఎంకే ద్వంద్వ ఆధిపత్యానికి ఈ ఎన్నికల ఫలితాలు తెరదించాయి. ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీకి పది సీట్లు అవసరం కావడంతో ఇతర చిన్న పార్టీల మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తోంది.

# జూబ్లీహిల్స్ అమ్మాయిల ట్రాప్ కేసు.. మరో నలుగురి అరెస్ట్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

జూబ్లీహిల్స్ అమ్మాయిల ట్రాప్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మరో నలుగురు నిందితులను జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో ప్రధాన నిందితుడు అర్జున్ తల్లి, మేనమామ, ఇద్దరు స్నేహితులు ఉన్నారు. బాలికలను ట్రాప్ చేయడంలో అర్జున్, ప్రవీణ్ సోదరులకు ఈ నలుగురు నిందితులు సహకరించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ చేసిన నలుగురిని నాంపల్లి కోర్టుకు తరలించా రు. ఈ కేసులో ఇప్పటికే అన్నదమ్ములు అర్జున్, ప్రవీణ్‌లను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరు సోదరులు.. అమ్మాయిలను ట్రాప్ చేసి కార్లలో తిప్పుతూ లైంగిక దాడులకు పాల్పడేవారని పోలీసులు తెలిపారు. ఆ వీడియోలను ఉపయోగించి బాధితులను బెదిరించి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు వెల్లడైంది. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఇప్పటికే అనేక మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

# రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఛీ కొట్టించుకునే పరిస్థితులు

రాష్ట్రం బాగుపడాలంటే ఏకైక మార్గం బీజేపీ

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు

కాంగ్రెస్ పార్టీని ఎన్ని శాపనార్థాలు పెట్టినా వేస్ట్

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

సిద్దిపేట,

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఆయన చేస్తున్న పనులకు ఎక్కడ పొంతన లేదని ప్రజలు చెప్పుకొని పరిస్థితి వచ్చిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఎన్ని శాపనార్థాలు పెట్టినా వేస్ట్ అని.. మళ్ళీ ఎన్నికలు వచ్చినప్పుడు ఓడిస్తే తప్ప మనకు మన: శాంతి లేదని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో బీజేపీ నేతల సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. రిటైర్ ఉద్యోగులకు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద నగదు చెల్లించక పోవడంతో కోర్టు జోక్యం చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేసే పరిస్థితి వచ్చిందంటే.. ప్రభుత్వాన్ని ఎట్లా నడుపుతున్నారో వాళ్లకే తెలియాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న పనులు చేసుకునే కాంట్రాక్టర్లకు బిల్లులు అందక గతంలోనే కాదు.. నేడు కూడా వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఎంపీ ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఛీ కొట్టించుకునే పరిస్థితులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం బాగుపడాలంటే ఏకైక మార్గం బీజేపీ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అరాచకం, దుర్మార్గాలు జరిగినా.. ఇది నా జాగీరు అని అహంకారంగా పాలించిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీని ప్రజలు ఓడించారని ఎంపీ ఈటల తెలిపారు. తమిళనాడులో స్టాలిన్ మీద ఒక సామాన్యుడు గెలిచాడంటే డీఎంకే ప్రభుత్వంపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టమైందన్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలని తాను కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. కుటుంబ రాజకీయాలు నడిపేవారు.. ఈ రాష్ట్రానికి తామే ఓనర్లమనే పద్ధతిలో అన్ని వాళ్లే చేసుకునే వారికి, లక్షల కోట్ల రూపాయలు స్కాంలు చేసి డబ్బులు సంపాదించి.. వాటితో ఎన్నికల్లో గెలవాలని కుట్ర చేసే వారికి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అత్యుత్తమ ఉదాహరణ అని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు.. చిన్న విషయం కాదన్నారు. దీనిపై లోతుగా ఆలోచించాల్సి న విషయమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు ఎంత అప్రమత్తంగా, ఎంత షార్ప్‌గా ఉన్నారో ఈ ఫలితాలను బట్టి మనకు అర్థమవుతుందని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు.

# బీసీ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది: వీహెచ్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

బీసీ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ భవన్‌లో మాట్లాడిన ఆయన, ఈ నెల 9వ తేదీన ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ప్రకటించారు. 'బీసీ హక్కుల కోసం ప్రాణం పోయినా సరే పోరాడుతా' అని స్పష్టం చేసిన వీహెచ్.. బీజేపీ బీసీ ఎంపీలు ఈ అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. 'అంబేద్కర్‌ను మా దేవుడిగా భావిస్తాం. అలాంటి మహనీయుడిని కూడా అవమానించే విధంగా పరిస్థితులు ఉన్నాయి' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా జరుగుతున్న జనగణనలో బీసీల ప్రస్తావనే లేకపోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'బీసీలు ఓట్లు వేయడం లేదా? వారి సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదు?' అని వీహెచ్ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు లేఖలు రాసినా స్పందన రాలేదని వీహెచ్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయిందని తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ధర్నాలు జరిగినప్పటికీ బీసీ సమస్యలపై కేంద్రం వైఖరిలో మార్పు రాలేదని వీహెచ్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే తాను నిరాహార దీక్షకు దిగుతున్నట్లు ప్రకటించారు. వీహెచ్ ప్రకటనతో రాష్ట్ర రాజకీయాల్లో బీసీ అంశం మళ్లీ చర్చనీయాంశంగా మారింది.

# ఒకేరోజు 6 ప్రాంతాల్లో హైడ్రా దాడులు.. అక్రమ యూనిట్లపై ఉక్కుపాదం

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

హైదరాబాద్‌లో అక్రమ మైనింగ్, క్రషింగ్ యూనిట్లు, =వీజ ప్లాంట్లపై హైడ్రా కఠిన చర్యలు చేపట్టింది. ఒక్క రోజులోనే 6 ప్రాంతాల్లో హైడ్రా ఆపరేషన్లు నిర్వహించి, అక్రమ యూనిట్లపై దాడులు చేసి కూల్చివేతలు చేపట్టింది. గండిపేట మండలం వట్టినాగులపల్లి, శేరిలింగంపల్లి మండలంలోని గౌలిదొడ్డి విలేజ్, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో హైడ్రా బృందాలు దాడులు నిర్వహించాయి. ఈ ఆపరేషన్లలో 6 క్రషింగ్ యూనిట్లను తొలగించగా, 12 =వీజ ప్లాంట్లను కూల్చివేశారు. పీసీబీ, మైనింగ్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల ఫిర్యాదు మేరకు హైడ్రా ఈ చర్యలు చేపట్టింది. సంబంధిత శాఖల ఆధ్వర్యంలోనే కూల్చివేతలు జరిగాయి. అక్రమ మైనింగ్, క్రషింగ్, ఆర్ఎంసీ ప్లాంట్లతో వందల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి అక్రమ యూనిట్లు గండికొడుతున్న పరిస్థితి. బడాబాబుల అండతో మైనింగ్, క్రషింగ్, =వీజ ప్లాంట్లు నడుస్తున్నట్లు సమాచారం. బడాబాబుల పైరవీలతో నడుస్తున్న యూనిట్లపై ఆయా శాఖల ఫిర్యాదులతో హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటోంది.



# బిజెపికి సిఇసి ఏజెంట్ గా మారింది: మమతా బెనర్జీ

కోల్ కతా : న్యూస్‌వార్ ప్రతినిధి

బిజెపికి ప్రతిపక్ష నేతల్ని టార్గెట్ చేయడం అలవాటేనని దీదీ మమతా బెనర్జీ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షా కనుసన్నల్లోనే ఓట్ల తొలగించే ప్రక్రియ జరిగింది అని అన్నారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల కమిషన్ పై మమతా తీవ్ర విమర్శలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘమే అతి పెద్ద విలన్ అని బిజెపికి ఇసి ఏజెంట్ గా మారిందని, సిఇసి, బిజెపిపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా కోల్ కతాలో ఆమె మీడియాతో మాట్లాడారు. తాము విలన్లపై పోరాటం చేశామని, వందకు పైగా సీట్లను బిజెపి చోరీ చేసిందని, సిఆర్పిఎఫ్ బలగాలు బిజెపి గూండాల్లా మారాయని మండిపడ్డారు. తమ వైఖరికి తమకు ఇండియా బ్లాక్ మద్దతు ఇస్తోందని, బిజెపిపై తమ పోరాటం కొనసాగుతుందని తెలియజేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఫోన్ చేశారని, ఇండియా కూటమి బలోపేతం చేస్తామని అన్నారని చెప్పారు. బిజెపి ఓట్ల చోరీపై పోరాడతామని సవాల్ విసిరారు. తాము ఓడిపోలేదని ..బిజెపి కుట్రవల్లే ఫలితాలు తారుమారు అయ్యాయని మమతా బెనర్జీ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో విఫలమైంది : హరీష్ రావు

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

కాంగ్రెస్ రాగానే యూరియా అమ్మకాలపై నిషేధం మొదలైందని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. యూరియా అమ్మకాలపై బ్యాన్ ఎందుకు పెట్టారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ పై హరీష్ రావు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. యూరియా అమ్మకాలపై బ్యాన్ విధించడం దిక్కుమాలిన చర్యని, చరిత్రలో



ఇలాంటి నిషేధం విధించిన దాఖలాలు లేవని తెలియజేశారు. స్టాక్ ఉన్నా రైతులకు యూరియా ఎందుకు ఇవ్వడం లేదని, యాప్ రైతుల పాలిట శాపంగా మారిందని హరీష్ రావు విమర్శించారు. యూరిపై బ్యాన్ తో రైతులు ఉక్కిరిబిక్కిరి చేస్తుందని, ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమైందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ తీరుతో రైతులు ఆందోళన చేస్తుంటే.. ప్రభుత్వం వారోత్సవాలు నిర్వహించడం దారుణం అని రైతుబంధు ఇవ్వడంలో ప్రభుత్వం ఫెయిల్ అని ధ్వజమెత్తారు. బోనస్ చెల్లింపు, పంటబీమా పథకం అమలులో ఫెయిల్ అని రుణ మాఫీ సక్రమంగా చేయలేదని, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు వారోత్సవాల పేరుతో డ్రామా ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి రైతుల ఉసురు తగులుతుందని, రైతు డిక్లరేషన్ పేరుతో నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. రైతులు నిలదీయడంతో అధికారులు పారిపోయే పరిస్థితి వచ్చిందని, యూరియా అనధికార బ్యాన్ ను వెంటనే ఎత్తివేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

న్యూస్ వార్ వార్తా పత్రిక

సంపాదకీయం...

# అస్థిపంజరమైన బ్యాంకుల వ్యవస్థ

**దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థలో ఎన్నో లోపాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకుల ప్రధాన లక్ష్యం సామాజిక సేవ. కానీ నిజంగా ఆ లక్ష్యాలను ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఎంతవరకు నెరవేరుస్తున్నాయో చెప్పలేని పరిస్థితి కనిపిస్తోంది. ప్రాంతీయ స్వభావాన్ని కోల్పోయి పట్టణ ప్రాంతాలపై దృష్టి పెడుతున్నాయి. నిరక్షరాస్యులను, బలహీన, బడుగు, గిరిజన వర్గాలను పురుగుల్లా చిన్నచూపు చూస్తున్నాయి. ఏదైనా అడిగితే చిరాకు పడుతున్నాయి. ఇలాంటి వాతావరణానికి తోడు సిబ్బంది కొరత, ఇంటర్నెట్ సేవలు సరిగ్గా లేకపోవడం, ఏటిఎంలు అందుబాటులో లేకపోవడం తదితర సమస్యలతో గ్రామీణ బ్యాంకులు గందరగోళం సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒడిశా లోని కియోంజర్ జిల్లా పట్నా బ్లాక్‌లోని డయానాలి గ్రామ గిరిజనుడు ఒడిశా గ్రామీణ బ్యాంక్ నుంచి ఎదుర్కొన్న చేదు అనుభవం గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకింగ్ వ్యవస్థలో లోపాలను ఎత్తిచూపింది. జితూ ముండా అనే ఈ గిరిజనుడి సోదరి కలారా ముండా రెండు నెలల క్రితమే మరణించింది. ఆమె ఖాతాలో ఉన్న రూ. 20,000 నగదును విత్‌డ్రా చేయడానికి ప్రయత్నించగా ఆమె డెత్ సర్టిఫికెట్ లేదా చట్టపరమైన వారసుల పత్రాలు కానీ లేకుండా పనికి రాదని బ్యాంకు సిబ్బంది అడ్డుకోవడం సమస్యలను సృష్టించింది.**

నిరక్షరాస్యుడైన జితూ ఎన్నిసార్లు బ్యాంకు చుట్టూ తిరిగినా పత్రాలు లేక ప్రయత్నాలు ఫలించలేదు. చివరికి తన సోదరి సమాధి తవ్వి అస్థిపంజరాన్ని సంచిలో వేసుకుని, సుమారు 3 కి.మీ నడిచి బ్యాంకుకు ఏప్రిల్ 27న తీసుకు వచ్చాడు. 'ఇదిగో నా సోదరి చనిపోయినట్టు ధ్రువీకరణ' అన్నట్టు బ్యాంకు అధికారుల ముందు అస్థిపంజరాన్ని సాక్షంగా నిలబెట్టాడు. మరునాడు ఈ అస్థిపంజరం సంఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయి దేశం అంతా సంచలనం సృష్టించింది. కియోంజర్ జిల్లా యంత్రాంగంలో కంపరం పుట్టింది. ఆఘమేఘాల మీద డెత్ సర్టిఫికెట్, ఇతర సర్టిఫికెట్లు ఒకే రోజులో వచ్చి పడ్డాయి. రెవెన్యూ డివిజనల్ కమిషనర్ (ఆర్‌డిసి) నేతృత్వంలో దర్యాప్తు మొదలైంది. బ్యాంకు లోని సిసిటివి ఫుటేజీని పరిశీలించారు. బ్యాంక్ అధికారుల లోపాలను సిసిటివి ఫుటేజీ ఎత్తిచూపింది. జితూ బ్యాంకులో ఎన్ని గంటలు నిరీక్షించాడో, క్యాషియర్‌ను, మేనేజర్‌ను కలుసుకోవడం, వారు చిరాకుపడుతూ ముఖం తిప్పుకోవడం ఇవన్నీ బయటపడ్డాయి. 'ఇది చాలా సిగ్గుచేటు. బ్యాంకులో కస్టమర్లు అందరికీ ఎటిఎం కార్డులు మంజూరు చేస్తున్నప్పుడు జితూ కుటుంబీకులకు ఎందుకు ఎటిఎం కార్డు మంజూరు చేయలేదో అర్థం కావడం లేదు' అని ఆర్‌డిసి ప్రశ్నించగా, నిరక్షరాస్యులకు, విధానాలపై పరిజ్ఞానం లేని వారికి ఎటిఎం కార్డులు కేటాయించడం లేదని బ్యాంకు వారు సర్దిచెప్పుకున్నారు. జితూ ముండా, ఆమె సోదరి కలారా ముండా ఎనిమిదిసార్లు బ్యాంకుకు వచ్చి రూ. 100 నుంచి రూ. 500 వరకు డ్రా చేయడం ఒడిశా గ్రామీణ బ్యాంకు అధికారులకు తెలుసు. అయితే జితూ ముండా ఒకడే వచ్చి ఒకేసారి రూ. 20,000 డ్రా చేయాలని



ప్రయత్నించేసరికి బ్యాంకు అధికారులు బాధ్యత తీసుకోవలసి వచ్చిందని దర్యాప్తు అధికారి ఆర్‌డిసి వెల్లడించారు. డెత్ సర్టిఫికెట్ కోసం ఆస్పత్రికి అఫిడవిట్ సమర్పించవలసిన అవసరం లేకున్నా అఫిడవిట్‌తో మార్చి 30న దరఖాస్తు చేయడమైంది. ఏప్రిల్ 4 నాటికే డెత్ సర్టిఫికెట్ జారీ కావలసి ఉన్నా కాలేదు. దురదృష్టకర సంఘటన జరిగాక డెత్ సర్టిఫికెట్ జితూ ముండాకు అందిందని ఆర్‌డిసి వెల్లడించడం గమనార్హం. బ్యాంకు వ్యవహారాలు, విధానాలు తెలియని వారికి సహాయం అందేలా బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయవలసి ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సులు పంపిస్తానని ఆర్‌డిసి వెల్లడించారు. దీన్ని బట్టి గ్రామీణ బ్యాంకుల వ్యవహారాలు ఎలా సాగుతున్నాయో స్పష్టమవుతోంది. గ్రామీణ బ్యాంకుల వైఫల్యం వల్లనే రైతులకు రుణాలు సకాలంలో మంజూరు కావడం లేదు. ముఖ్యంగా రబీ సీజన్‌లో ఈ పరిస్థితి ఎదురవుతోంది. తెలుగు రాష్ట్రాల్లోనూ గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ వ్యవస్థల వైఫల్యాలు ఎక్కువగా ఉన్నట్టు విమర్శలు వస్తున్నాయి. మరోవైపు బ్యాంక్ మోసాలు పెరిగిపోతున్నాయి. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌లో రూ. 590 కోట్ల భారీ మోసం గత ఫిబ్రవరిలో బయటపడింది. హర్యానా ప్రభుత్వానికి చెందిన ఖాతాలో జరిగిన ఈ కుంభకోణానికి సంబంధించి బ్యాంక్ మాజీ ఉద్యోగి ఒకరు మాస్టర్‌మైండ్‌గా వ్యవహరించినట్టు పోలీసులు గుర్తించారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారి ఒకరు కస్టమర్ల ఖాతాల నుంచి రూ. 16 కోట్లు కాజేసి షేర్‌మార్కెట్, క్రిప్టో, ఆన్‌లైన్ గేమ్‌లో పెట్టుబడి పెట్టినట్టు 2025 అక్టోబర్‌లో తేలింది. భారతీయ రిజర్వుబ్యాంక్ నివేదిక ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ మోసాల విలువ మూడు రెట్లు పెరిగి రూ. 36,014 కోట్లకు చేరిందంటే ఆలోచించాల్సిందే. ఇదిలా ఉండగా సైబర్ నేరాల ముఠాలతో బ్యాంకర్లు కొందరు చేతులు కలపడం ఆందోళన కలిగిస్తోంది. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోకుండా సామాన్యులను కాపాడవలసిన బ్యాంక్ అధికారులే వారితో చేతులు కలిపి మోసాలకు పాల్పడుతున్న ఉదంతం హైదరాబాద్‌లో కలకలం రేపుతోంది. సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న ఏడుగురు బ్యాంక్ అధికారులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. నిబంధనల ప్రకారం అనుమానాస్పద లావాదేవీలను నిషేధించాల్సిన బాధ్యతను వీరు పూర్తిగా విస్మరించారు. ఈ ముఠాల కారణం గానే ఎంతోమంది అమాయకులు తమ కష్టార్జితాన్ని కోల్పోవలసి రావడం అత్యంత శోచనీయం.

# నెల్లూరు జిల్లాలో మహానాడు

## మహానాడు కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### జిల్లా పర్యటనలో మంత్రి నారాయణ వెల్లడి



**నెల్లూరు,**

తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది నిర్వహించే మహానాడును ఈ సారి నెల్లూరు జిల్లాలో నిర్వహిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ వెల్లడించారు. మహానాడును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మహానాడును ఇఫ్కోసెజ్‌లో నిర్వహించాలని నిర్ణయించామని చెప్పుకొచ్చారు. అక్కడ రెండు వేల ఎకరాల భూములు అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తున్నామని.. ఈ నెల 6వ తేదీన పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. రాష్ట్రం, ప్రజల భవిష్యత్తుకు సంబంధించి కీలక నిర్ణయాలను మహానాడులో తీసుకుంటామని.. ప్రజలకు పలు హామీలు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది మహానాడుకు రానున్నారని చెప్పుకొచ్చారు. ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి నారాయణ మరోసారి స్పష్టం చేశారు. ఈరోజు(సోమవారం) ఉదయం నెల్లూరు జిల్లాలోని దస్తగిరి నగర్‌లో రూ.1.43 కోట్లతో చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. సిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంపై గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం మోపి వెళ్లిందని... పరిశ్రమలు వెళ్లిపోయాయని.. రియల్ ఎస్టేట్ పడిపోయిందని విమర్శించారు. అప్పులు తీరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. సీఎం చంద్రబాబు అనుభవంతో ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోందని తెలిపారు. యువనేత లోకేశ్ పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారన్నారు. ఈ ఏడాది దేశంలో వచ్చిన పరిశ్రమల్లో 25 శాతం ఏపీకి వచ్చాయని తెలిపారు. పరిశ్రమలు వస్తే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుందని చెప్పుకొచ్చారు. 'మహానాడు ఎక్కడ పెట్టాలో చెప్పటానికి వైసీపీ నేతలు ఎవరు? మా పార్టీ అధినేత నిర్ణయిస్తారు' అని అన్నారు. వైసీపీ తీరు మార్చుకోకపోతే ఆ పదకొండు సీట్లు కూడా ఈసారి రావని.. జనం గుండు సున్నా పెడతారంటూ మంత్రి నారాయణ హెచ్చరించారు.

# ఉత్తమ్ కెసిఆర్ కోవర్ట్

### పౌరసరఫరాలో అత్యంత అవినీతి

### నిజామాబాద్ ఎంపి అర్వింద్ ఆరోపణలు

**హైదరాబాద్,**

కాంగ్రెస్ నేతలకు ఎంపీ ధర్మపురి అర్వింద్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దేశవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరగడానికి కారణం తెలియక రాహుల్‌గాంధీ పిల్ల చేష్టలు చేస్తున్నారని మండిపడ్డారు. చెప్పులు, దుస్తులు సరిగా వేసుకోవడానికి రాని వ్యక్తి దేశంలో ప్రధాన విపక్ష పార్టీ లీడర్ అనుకోవడానికి సిగ్గుగా ఉందన్నారు. శనివారం ఎంపీ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక చేసిందేమీ లేదని విమర్శించారు. కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకోవడంపైనే రేవంత్‌కు శ్రద్ధ అంటూ వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కేసీఆర్ కోవర్ట్ అని ఎంపీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క సివిల్ సప్లై శాఖలోనే అత్యంత అవినీతి జరుగుతోందని అన్నారు. ఇరిగేషన్ శాఖలో కేసీఆర్ కోవర్టులనే ఉద్యోగులుగా పెట్టుకున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కంటే భారీ అవినీతి.. ఉత్తమ్ శాఖలో జరుగు తోందని అన్నారు. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతోంది రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటూ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఓట్ల లెక్కింపులో ఇసి మరో కీలక నిర్ణయం

### అదనపు పరిశీలకులను నియిమస్తూ ఆదేశాలు

**కోల్‌కతా,**

ఓట్ల లెక్కింపు తేదీ సమీపిస్తున్న వేళ పశ్చిమ బెంగాల్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్నికల సంఘం అదనపు పరిశీలకులను మోహరించింది. ఒకటి కంటే ఎక్కువ కౌంటింగ్ హాళ్లు ఉన్న నియోజకవర్గాల్లో మొత్తం 165 మంది ఎన్నికల, 77 మంది పోలీసులను పరిశీలకులుగా నియమించింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సురక్షితంగా, పారదర్శకంగా సాగేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతల ఏర్పాట్లను పోలీసు పరిశీలకులు పర్యవేక్షిస్తారని తెలిపింది. ఈసీఐనెట్ ద్వారా జారీ చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో గుర్తింపు కార్డు కలిగి ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు పేర్కొంది. దక్షిణ 24 పరగణాల జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ కొనసాగుతోంది. సాయంత్రం 5 గంటల సమయానికి 86 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. మరోవైపు ఓట్ల లెక్కింపు తర్వాత తమకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఇదే జిల్లాలోని ఫల్తాలో వందలాది మంది నిరసన చేపట్టారు. ఈ ప్రాంతంలోని టీఎంసీ కార్యకర్తల నుంచి తమకు ప్రాణ హాని ఉందన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత తమపై దాడులు చేస్తామని వారు బెదిరించారని ఆరోపించారు. సీఆర్పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ఆ ప్రాంతాన్ని సందర్శించి.. భద్రతకు భరోసా ఇచ్చారు. స్థానిక తృణమూల్ అభ్యర్థి జహంగీర్ ఖాన్ ఈ ఆరోపణలను ఖండించారు. ఇదంతా భాజపా పనేనని ఆరోపించారు.

# అమెరికాలోనే ఇంధన ధరల మోత

### సర్వీసులను నిలిపివేసిన స్పిరిటి ఎయిర్‌లైన్స్ సంస్థ

**న్యూయార్క్,**

ఇంధన ధరల పెరుగుదలతో కష్టాల్లో కూరుకుపోయిన అమెరికా విమానయాన సంస్థ స్పిరిట్ ఎయిర్‌లైన్స్ తమ ఫ్లైట్ సర్వీసులు అన్నిటినీ రద్దు చేశామని తాజాగా ప్రకటించింది. త్వరలో అన్ని కార్యకలాపాలకు ఫుల్ స్టాప్ పెడతామని శనివారం ప్రకటించింది. ఇప్పటికే ఆర్థిక కష్టాల్లో ఉన్నామని, ఇంధన ధరలు విపరీతంగా పెరుగుతుండటంతో మరోదారి లేక ఈ నిర్ణయం తీసుకున్నామని సంస్థ వెల్లడించింది. 'అన్ని స్పిరిట్ ఎయిర్‌లైన్స్ సర్వీసులను రద్దు చేశాము. మా ప్రయాణికులు ఎయిర్‌పోర్టులకు వెళ్లవద్దని సూచిస్తున్నాము' అని ఎయిర్‌లైన్స్ మాతృసంస్థ స్పిరిట్ ఏవియేషన్ హోల్డింగ్స్ ఒక ప్రకటనలో తెలిపింది. కస్టమర్ సర్వీస్ అందుబాటులో లేదని కూడా సంస్థ వెబ్‌సైట్‌లో నోటీసు కనిపించింది. అయితే, ఇప్పటికే టికెట్లు కొన్న వారికి డబ్బుల రీఫండ్ ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామని కూడా సంస్థ తెలిపింది. ఇక స్పిరిట్ ఎయిర్‌లైన్స్ కార్యకలాపాల నిలిపివేతపై కంపెనీ అధ్యక్షుడు, సీఈఓ డేవ్ డేవిస్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే కష్టాల్లో ఉన్న సంస్థ పునర్వ్యవస్థీకరణ ఎ÷–లాన్‌పై బాండ్ హోల్డర్స్‌తో మార్చి నెలలో అంగీకారం కుదిరిరిందన్నారు. అయితే, అకస్మాత్తుగా విమాన ఇంధన ధరలు పెరగడంతో పరిస్థితి చేయిదాటి పోయిందని అన్నారు. కంపెనీ కార్యకలాపాలను నిలిపివేయడం మినహా మరో దారి లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. 'వ్యాపారాన్ని కొనసాగించేందుకు వందల మిలియన్ల నిధులు కావాలి. మా వద్ద అంత డబ్బు లేదు. నిధులను సమీకరించే అవకాశం కూడా లేదు. ఇది చాలా విచారకరమైన పరిణామం' అని అన్నారు. ఇరాన్‌తో యుద్ధం మొదలయ్యాక అమెరికాలో విమాన ఇంధన ధరలు రెండింతలు అయ్యాయి. దీంతో, అనేక ఎయిర్‌లైన్స్ ఇప్పటికే ఈ ఏడాది లాభాల అంచనాలను తగ్గించుకున్నాయి. కార్యకలాపాల విస్తరణపై పెట్టుబడులకు కూడా బ్రేక్ చెప్పాయి. అప్పుల భారం, కార్యనిర్వహణ వైఫల్యాల కారణంగా స్పిరిట్ ఎయిర్‌లైన్స్ 2024 నవంబర్‌లోనే దివాలా తీసినట్టు ప్రకటించింది. ఆ తరువాత పునర్వ్యవస్థీకరణ ఎ÷–లాన్‌లో భాగంగా మళ్లీ కార్యకలాపాలను ప్రారంభించింది.

# మోడీ నాయకత్వంపై అచంచల విశ్వాసం

### ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

**విశాఖపట్నం**

పధాని మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలే స్పష్టమైన నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'వికసిత్ భారత్' లక్ష్యంతో దేశం ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, నితిన్ నబిన్ నాయకత్వంపై ప్రజలకు గట్టి నమ్మకం ఉందని వెల్లడించారు. బీజేపీ విజయానికి కృషి చేసిన ప్రతీ నాయకుడు, కార్యకర్తకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అస్సాం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ లభించిందని.. తమిళనాడులో హంగ్ ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉందని మాధవ్ అన్నారు. తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో కూడా బీజేపీ ఓటు శాతంలో గణనీయమైన పెరుగుదల నమోదు అయ్యిందన్నారు. అభివృద్ధి, జాతీయ భద్రత, పారదర్శక పాలనకు ప్రజలు పూర్తి మద్దతు ఇచ్చారన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, డిజిటల్ పురోగతికి దేశవ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయన్నారు. యువత, మహిళలు, రైతులు, మధ్యతరగతి మద్దతే విజయానికి కీలకంగా మారిందన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి కృషి.. నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామన్నారు. దేశాభివృద్ధి కోసం అందరూ ఏకమై ముందుకు రావాలని మాధవ్ పిలుపునిచ్చారు.

# ఆ మూడు రాష్ట్రాలు మార్పు కోరుకున్నాయి

### ఎన్‌డిఏ విజయంపై పవన్ అభినందనలు

**అమరావతి,**

తమిళనాడు, కేరళం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రజలు ఈసారి మార్పును బలంగా కోరుకున్నారని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆ మార్పును తమ తీర్పు ద్వారా స్పష్టంగా తెలియజేశారని పేర్కొన్నారు. అస్సాం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తమ ప్రాభవాన్ని నిలబెట్టుకున్న ఎన్డీఏకు ఈ సందర్భంగా పవన్ శుభాకాంక్షలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రజల నమ్మకాన్ని పొందేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొన్ని సంవత్సరాలుగా కృషి చేశారని, ఇప్పుడు దానికి ఫలితం దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకత్వం లో పశ్చిమ బెంగాల్ ఉంటే డబుల్ ఇంజిన్ సర్కార్‌తో సురక్షితంగా ఉంటామన్న విశ్వాసంతోనే ఆ రాష్ట్ర ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని పవన్ అన్నారు. ఈ భారీ విజయానికి భాగస్వాములైన మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, బీజేపీ పశ్చిమ బెంగాల్ నేత సువేందు అధికారికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. అస్సాం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి మరోమారు విజయాన్ని సాధించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మకు, పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమికి విజయాన్ని మళ్లీ అందించిన ఎన్.ఆర్.కాంగ్రెస్ నేత, ముఖ్యమంత్రి రంగసామికీ పవన్ అభినందనలు తెలిపారు. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే మంచి విజయాన్ని సాధించిన విజయ్‌ను మనసారా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో అన్నాడీఎంకే– బీజేపీ కూటమి పోరాటం బలంగా సాగిందని, అదే విధంగా కేరళంలోనూ మెజారిటీ ఓటర్లు మార్పునే కోరుకున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ నాయకత్వానికి కూడా డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల పోరాటంలో విజయం సాధించిన అందరికీ పవన్ కల్యాణ్ పేరుపేరున శుభాభినందనలు తెలియజేశారు.

# మధ్యాహ్న భోజనంలో రాగిజావ కొనసాగింపు

### పాఠశాలల్లో మరోమూడేళ్ల కొనసాగేలా ఒప్పందం

### మంత్రి లోకేశ్ సమక్షంలో విద్యాశాఖ ఒప్పందం

:ఏపీ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మరో మూడేళ్ల పాటు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్‌తో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026–29 కాలానికి ఈ కార్యక్రమం కొనసాగనుంది. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు సన్నబియ్యంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తోంది. మెనూలో మార్పులు చేసి ఎక్కువ మంది విద్యార్థులకు రుచికరమైన, శుచిగా భోజనం అందించేందుకు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక పర్యవేక్షణ వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ సహకారంతో రాగిజావ పంపిణీ కార్యక్రమం మార్చి 2023లో ప్రారంభమైంది.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# నిరుపేద ఆడపడచుల వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్



చండూరు మే 5 (న్యూస్ వార్ )

నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచే భాస్కర్ ఫౌండేషన్ నిరుపేద తల్లిదండ్రులకు వారి కూతుర్ల వివాహ ఖర్చుల నిమిత్తం చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం గ్రామానికి చెందిన బందెల కిష్టయ్య కుమార్తె శిల్పకు రూ. 20,000/- చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన పోలె సైదులు కుమార్తె శ్రీదేవికి రూ.10,000/- ఇరిగి సత్తయ్య కుమార్తె పూజకు రూ.10,000/-ల ఆర్థిక సహాయం అందించారు.

# సెప్టిక్ షాక్‌తో కిడ్నీ సమస్య -- యశోద వైద్యుల అత్యాధునిక చికిత్సతో ప్రాణాపాయం నుంచి బయటపడిన రోగి.

ఖమ్మం: సెప్టిక్ షాక్‌తో మల్టీ ఆర్గన్ డిస్‌ఫంక్షన్, అక్యూట్ కిడ్నీ ఇంజరీతో బాధపడుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన 51 ఏళ్ల మహిళకు యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్‌లో విజయవంతంగా చికిత్స అందించారు. కమ్యూనిటీ-అక్వైర్డ్ న్యూమోనియా (జూరా) కారణంగా పరిస్థితి విషమించి, శ్వాస ఇబ్బంది, కాళ్ల వాపు, మూత్ర విసర్జన తగ్గడం వంటి లక్షణాలతో రోగి అత్యవసరంగా ఆసుపత్రిలో చేరారు. డా. చెతన్ వీరమనేని నేతృత్వంలోని నెఫ్రాలజీ, పుల్మనాలజీ, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల సమన్వయంతో రోగికి సమగ్ర చికిత్స అందించారు. అధునాతన డయాలిసిస్ విధానాలు అయిన జ==ు (రాజుఅతీఅం ఫిల్టర్‌తో) మరియు అనంతరం ాూజుణ సెషన్లు నిర్వహించి, శరీరంలో చేరిన విషతుల్యాలను తొలగించారు. న్యూమోనియా మరియు ప్లూరల్ ఎఫ్యూషన్‌కు ప్రత్యేక యాంటీబయోటిక్స్, శ్వాస సహాయక చికిత్స అందించగా, హృదయ పనితీరును స్థిరపరచడానికి అవసరమైన చికిత్సలు కూడా చేశారు. సమయానికి చేపట్టిన చికిత్స, మల్టీ-డిసిప్లినరీ వైద్య బృందం సమన్వయం, ఆధునిక సాంకేతిక సదుపాయాల వల్ల రోగి ఆరోగ్యం మెరుగై ఎటువంటి క్లిష్టతలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారు. ఇలాంటి క్లిష్టమైన సెప్సిస్ కేసుల్లో త్వరితగతిన చికిత్స అందించడం ప్రాణాలను కాపాడడంలో కీలకమని వైద్యులు తెలిపారు. యశోద ఆసుపత్రిలో ఉన్న అత్యాధునిక ఐసీయూ సదుపాయాలు, హై-ఎండ్ డయాలిసిస్ యంత్రాలు, అనుభవజ్ఞులైన వైద్యుల బృందం అత్యాధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యుల బృందం అందుబాటులో ఉండటం వల్లే ఇలాంటి క్లిష్టమైన కేసులకు విజయవంతంగా చికిత్స చేయగలుగుతున్నామని ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ చిదుర తెలిపారు. సంక్లిష్ట కిడ్నీ వ్యాధులకు సురక్షితమైన వైద్యం అందించడంలో తమ ఆసుపత్రి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని స్పష్టం చేశారు.

# గువ్వలగూడెంలో నేడు మంత్రి పొంగులేటి 'ప్రజా దర్బార్'

నేలకొండపల్లి : పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' నేడు బుధవారం గువ్వలగూడెంలో జరగనుంది. నేలకొండపల్లి మండల పరిధిలోని గువ్వలగూడెం క్లస్టర్ గ్రామాల ప్రజల కోసం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

వేదిక : గువ్వలగూడెంలోని రామాలయం ఎదురుగా ఉన్న మైదానంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి మంత్రి స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు.

హాజరుకావాల్సిన గ్రామాలు : గువ్వలగూడెం క్లస్టర్ పరిధిలోని గువ్వలగూడెం, అనాసాగరం, సదాశివపురం, ముజ్జుగూడెం, నాచేపల్లి, ఆచార్లగూడెం, అరెగూడెం, కోనాయిగూడెం, అమ్మగూడెం, నేలకొండపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు.

అధికారుల సమక్షంలో సమస్యల పరిష్కారం : ప్రధానంగా భూ సంబంధిత అంశాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, గృహ జ్యోతి పథకం వంటి వివిధ ప్రజా సమస్యలపై వచ్చే దరఖాస్తులను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు వేదికపైనే అందుబాటులో ఉండి, అర్హత ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ అవకాశాన్ని క్లస్టర్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కోరారు.

# అఖిల భారత రైతు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి...

**సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.**

ఈ నెల 11, 12, 13 తేదీలలో ఇల్లందులో జరిగే అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఏ ఐ యు కే ఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి రైతులను కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలో కోట్లాది మంది రైతులు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న అతి సంపన్న అనుకూల విధానాల కారణంగా తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకున్నారని అన్నారు.

# కరీంనగర్ లో పీఎంజే జువెల్లరీ బాధితులను పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ :

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేదంటే రాష్ట్రంలోని 33 జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తల నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. కరీంనగర్ లో పీఎంజే జ్యువెల్లరీ షాప్ లో ఆదివారం జరిగిన సంఘటనలు గాయపడ్డ బాధితులను కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో మంత్రి అడ్లూరి మంగళవారం పరామర్శించారు. అనంతరం కరీంనగర్ లోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో మీడియా సమావేశంలో మాట్లాడారు..కరీంనగర్ జువెల్లరీ షాప్ లో జరిగిన దొంగతనం కాల్పులఘటన దురాదృష్టకరమని మంత్రి అడ్లూరి అన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా రెక్కీ నిర్వహించి పక్కా ప్రణాళిక ప్రకారం దొంగతనం చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి వివరించారు. కరీంనగర్ దొంగతనం కేసులో నిందితులను పట్టుకోవడానికి 15 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, నేరస్తులను పట్టుకోవడానికి ఇతర రాష్ట్రాల పోలీసుల సహకారం తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. బాధితుల పరామర్శ పేరుతో కరీంనగర్ కు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నోటికి వచ్చిన విధంగా మాట్లాడారని మంత్రి మండిపడ్డారు. అంతర్రాష్ట్ర దొంగలను రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రితో పరిచయం ఉందని కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 2014 నుండి 2023 వరకు అధికారంలో ఉన్న టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో జరిగిన దోపిడీలు, దొంగతనాలు, హత్యలకు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహిస్తాడా అని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. అధికారంలో ఉన్న సమయంలో కేటీఆర్



అక్రమంగా సంపాదించుకొని జన్వాడాలో ఫామ్ హౌస్ నిర్మాణం చేసుకొని విలాసవంతమైన జీవితం గడుపుతున్న విషయాన్ని తెలంగాణ ప్రజలకు చూపించాలని నాటి పీసీసీ అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డి గారు డ్రోన్ కెమెరా ద్వారా ఫామ్ హౌస్ చిత్రీకరణ చేస్తే నాటి ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారిపై అక్రమ కేసు బనాయించి చెంచల్ గుడా జైలుకి పంపించారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అక్రమ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపిన టీఆర్ఎస్ నాయకులు నేడు అంతర్రాష్ట్ర దొంగలకు ముఖ్యమంత్రి గారికి సంబంధాలు ఉన్నాయని మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జువెల్లరీ దాడి ఘటనలో గాయపడిన వారిని పరామర్శించడానికి కాంగ్రెస్ నాయకులు రాలేదని కేటీఆర్ చేసిన ఆరోపణ లు ఎలాంటి వాస్తవం లేదని మంత్రి అన్నారు. సంఘటన జరిగిన రోజు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో పాటు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వెలిచాల రాజేందర్ రావు తదితరులు పరామర్శించారని మంత్రి గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మంథనిలో జరిగిన జంట హత్యల ఘటనలో ఇద్దరు న్యాయవాదులు మరణిస్తే నాడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఎందుకు బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని మంత్రి ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తి మరణ వాంగ్మూలంలో సైతం బీఆర్ఎస్ నాయకులకు తమ హత్యకు సంబంధం ఉందని చెప్పినప్పటికీ నాడు ప్రభుత్వంలో ఉన్న కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నేరెళ్ల దళితులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తే ఎందుకు నేటికీ కేటీఆర్ నోరు మెదప లేదని మంత్రి అడ్లూరి అన్నారు. కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది మరణిస్తే బాధితులను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు పరామర్శించలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మానుకొని కాళేశ్వరం కేసులో సీబీఐ ద్వారా కేసీఆర్ కు నోటీసులు ఇప్పించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల ఫలితాలపై స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. సినీ నటుడిగా రాణించి పార్టీ ప్రారంభించిన ఎనిమిది నెలల్లోనే ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఎన్టీ రామారావు కు సైతం ఓటమి తప్పలేదని గుర్తు చేశారు. దేశంలో అత్యంత ప్రమాదకరమైన పార్టీ బీజేపీ అని దళితులు, బీసీల రిజర్వేషన్లను ఎత్తివేయడానికి బీజేపీ కుట్ర చేస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్ జ్యువెల్లరీ నిందితులను త్వరలోనే పట్టుకొని చట్టపరంగా శిక్షిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

# సొసైటీ చైర్మన్ గా తిరిగి బాధ్యతలు చేపట్టిన కుర్రి నాగేశ్వరరావు.





సొసైటీ పాలకవర్గాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసి,పాలక వర్గాల స్థానంలో ప్రత్యేక అధికారుల ను నియమించి కొన్ని రోజులు విధులు నిర్వహించిన ప్రభుత్వం సొసైటీ పాలకవర్గాలను మధ్యలో రద్దు చేయడం అనైతక చర్య అని ఈ యొక్క విషయంపై కోర్టుని ఆశ్రయించినటువంటి సొసైటీ పాలకవర్గాలు,భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఈ విషయం పై శ్రద్ధ తీసుకొని కోర్టు ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియ మించిందో వారిని రద్దు చేసి గతంలో ఉన్నటువంటి పాలక వర్గాలనే మరల పాలించే విధంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది.సందర్భంగా మంగళవారం మణుగూరు సొసైటీ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా ఉన్న దొడ్డ వెంకటేశ్వర్లు కుర్రి నాగేశ్వరరావు ని ఆహ్వానించి తిరిగి సొసైటీ అధ్యక్షులు గా పదవీ బాధ్యతలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వర రావు మాట్లాడుతూ,రైతులకు సేవ చేసే అవకాశం మరొకసారి ఇలా లభించినందుకు చాలా సంతోషంగా ఉన్నదని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైతులకు మేలు చేయడం కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.పదవి రావడానికి సహకరించిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ శాసన సభ్యులు,రేగా కాంతారావుకి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్ర మంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ దొండేటి రామ్మోహన్రావు డైరెక్టర్ పిన్నమనేని మాధవి సీఈవో సునీల్ టిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కుంట లక్ష్మణ్ వట్టం రాంబాబు కడప అప్పారావు కమ్మపాటి శ్రీను బుద్ధుల ప్రసాద్ వనమాల రాంబాబు సుతారి వెంకన్న ఆవుల శ్రీనివాస్ మరియు సిబ్బంది గుంటుపల్లి రాఘవులు ఆకిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు టీ జి ఎస్ ఆర్ టి సి యూనియన్ డిపో అధ్యక్ష కార్యదర్శులుగా క్రాంతి కుమార్, ఎల్లేశ్వరరావు ల ఏకగ్రీవ ఎన్నిక.




టి జి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ ఇల్లందు డిపో మొదటి మహాసభ మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ మహసభలో ఇల్లందు టీ జి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఇల్లందు డిపో నూతన కమిటీని ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇల్లందు డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా క్రాంతి కుమార్ కండక్టర్ను, డిపో కార్యదర్శిగా యు.ఎల్లెశ్వరరావు కండక్టర్ ను, వైస్ ప్రెసిడెంట్ గా మోహినుద్దీన్ డ్రైవర్ ను, ట్రెజరర్ గా పద్మావతి కండక్టర్ ను, ప్రచార కార్యదర్శిగా అక్కమ్మ కండక్టర్ ను, సహాయ కార్యదర్శులుగా నూరుపాషా కండక్టర్ ను, కిరణ్ కుమార్ కండక్టర్ ను, సంపత్, ఉపేందర్ ను వైస్ ప్రెసిడెంట్గా ఎన్నుకోవడం జరిగిందని ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన టి జి ఎస్ ఆర్ టి సి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పి. అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్ నారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే. అరుణకుమారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం ఆర్ సి రావు, ఖమ్మం రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు బి. శ్రీనివాస్ రెడ్డి, పిల్లి రమేష్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్లు, డ్రైవర్లు, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డీడబ్ల్యూఓ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు.....

జిల్లాలో డీడబ్ల్యూఓ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు ఉదయం సుమారు 11 గంటలకు కలెక్టరేట్ లోని డీడబ్ల్యూఓ కార్యాలయానికి చేరుకున్న అధికారులు, అక్కడి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి బోనగిరి నరేష్ అధికారిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆ కేసుకు సంబంధించిన ఫైళ్లను ప్రత్యేకంగా వెరిఫై చేస్తున్నట్లు సమాచారం. కార్యాలయంలోని పలు ముఖ్యమైన రికార్డులు, పత్రాలను ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే సంక్షేమ శాఖపై అనేక ఆరోపణలు వెలువడిన పరిస్థితుల్లో తాజా ఏసీబీ తనిఖీలు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. మంగళవారం రాత్రి వరకు ఈ తనిఖీలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పూర్తి వెరిఫికేషన్ తర్వాతే మరిన్ని వివరాలు తెలియనున్నాయి.....

# వందల కోట్ల సీఎం ఆర్ ఎఫ్ మింగిన దొంగ హరీశ్ రావు

వందల కోట్ల సీఎం ఆర్ ఎఫ్ మింగిన దొంగ హరీశ్ రావు అని, బుస్సా పూర్ లో ఆయన దేవుడి సాక్షిగా అబద్ధాలు మాట్లాడి అబద్దాల హరీశ్ రావుగా నిరూపించుకున్నాడని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ కేదారి సదాశివరెడ్డి విమర్శించారు.మంగళవారం రూరల్ మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బీరప్ప గుడికి ఎస్డీఎఫ్ నిధులు రూ.5లక్షలు ఇచ్చానని హరీశ్ రావు పచ్చి మోసపూరిత మాటలు మాట్లాడారని ఫైర్ అయ్యారు. రూ.5లక్షల నిధులు ఎవరికీచ్చారు, ఎప్పుడిచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారం రాగానే నాటి ఇన్ ఛార్జి మంత్రి కొండా సురేఖ దగ్గరికి వెళ్లి రూ.5లక్షల నిధులు తీసుకొచ్చామని గుర్తు చేశారు. రూ.5లక్షల నిధులతో స్లాబ్ వరకు గుడిని నిర్మించామన్నారు. గుడికి నిధులు సరిపోకపోవడంతో ప్రస్తుత ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి కలిశామని, అడగగానే రూ6.50వేల నిధులు మంజూరు చేశారని చెప్పారు. మరీ హరీశ్ రావు మంజూరు చేసిన నిధులు ఎవరు తిన్నారని ప్రశ్నించారు. నిధులను గోల్ మాల్ చేసి, పక్కదారి పట్టించడం హరీశ్ రావుకు కొత్తేం కాదన్నారు. వందల కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధులను మింగిన చరిత్ర హరీశ్ రావుకు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుస్సాపూర్ హనుమాన్ ఆలయానికి రూ.20లక్షలు మంజూరు చేసినట్టు చెప్పారని, కానీ రూ.12 లక్షల నిధులే మంజూరయ్యాయని చెప్పారు. మరీ మిగతా రూ.8లక్షల నిధులు ఎవరీ ఖాతాలోకి పోయాయని ప్రశ్నించారు. హనుమాన్ టెంపుల్ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నది బీఆర్ఎస్సేనని మండిపడ్డారు. గుడి ఆవరణలోని రావి చెట్టును తొలగిస్తే గుడి నిర్మాణాన్ని స్టార్ట్ చేస్తామని చెప్పారు. హరీశ్ రావు, ఆయన చెంచాలు తన గురించి ఇష్టరీతిగా మాట్లాడుతున్నారని, వారు నాలుకలను కొండ నాలుకలను బయటకు గుంజే సమయం దగ్గరకొచ్చిందన్నారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,